తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
04 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# టాస్క్ కేంద్రంలో సెప్టెంబర్ 8 నుంచి కొత్త బ్యాచ్‌లు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- బస్ డిపో ప్రవేశ ద్వారం పక్కా ప్రణాళికతో ఏర్పాటు చేయాలి
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేయాలి
- పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన లిజిల్లా కలెక్టర్ పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో కొనసాగుతున్న బస్ డిపో నిర్మాణ పనులు, టాస్క్ కేంద్రం,ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణ పనులనులి పరిశీలించారు.పెద్దపల్లి బస్ డిపో నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్ డిపో నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. బస్ డిపోకు ఏర్పాటు చేయనున్న ప్రవేశ ద్వారం పక్కా ప్రణాళికతో రూపొందించాలని, బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తగిన విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు.బస్ డిపోలో ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సముచితంగా కల్పించాలని ఆదేశించారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి టాస్క్ కేంద్రాన్ని పరిశీలించారు.కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ,వివిధ కోర్సులు, శిక్షణ పొందుతున్న విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ తదితర ఆధునిక సాంకేతిక అంశాల్లో టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.టాస్క్ కేంద్రంలో సెప్టెంబర్ 8 నుంచి కొత్త బ్యాచ్‌లు ప్రారంభం కానున్నందున ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు.టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థలు,ఇతర ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు పొందుతున్నారని అధికారులు వివరించారు. ఫాక్స్‌కాన్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన కొంతమంది విద్యార్థులతో జిల్లా కలెక్టర్ వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారి ఉద్యోగ అనుభవాలను తెలుసుకున్నారు. టాస్క్ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు.కళాశాల భవనం,తరగతి గదులు తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు అనుకూలమైన విద్యా



వాతావరణం కల్పించేలా కళాశాలలో అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని, పునరుద్ధరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్,టాస్క్ పెద్దపల్లి ప్రాంతీయ కేంద్రం ఇన్‌చార్జి కౌసల్య,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గతంలో కంటే మరింత వైభవంగా..

- ప్రశాంతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ..
- శోభాయాత్ర, నిమజ్జనోత్సవానికి..
- ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ఏర్పాట్లు..
- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
గతంలో కంటే మరింత వైభవంగా, ప్రశాంతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, శోభాయాత్ర, నిమజ్జనోత్సవం జరగడానికి ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు.గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు గోదావరి బ్రిడ్జ్ వద్దకు నిమజ్జనానికి తరలి వస్తున్నందున ఏర్పాట్లలో ఆయా ప్రాంతాల ప్రభుత్వాధికారులు, సింగరేణి ,పోలీస్ అధికారుల సహకారం కూడా తీసుకోవాలని అన్నారు.రామగుండం నగర పరిధిలోని అన్ని విగ్రహాలు ఒకే రోజున నిమజ్జనం చేయాలని అనేక విజ్ఞప్తులువస్తున్నందున తదనుగణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వెళ్ళేలా దారి ఉంచి మంటపాలు ఏర్పాటు చేయాలని అన్నారు.మండపాల నిర్వాహకులు రోడ్లు తవ్వ వద్దని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వశీ ఎన్‌పిడిసి ఎల్ నుండి ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నందున ప్రమాదకరంగా అక్రమంగా తీగలు లైన్లకు తగిలించవద్దని అన్నారు.షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరగకుండా ఎంసిబిలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.



మంటలు ఆర్పడానికి బకెట్లలో ఇసుక, డ్రమ్ములలో నీరు మండపాల వద్ద సిద్దంగా ఉంచుకోవాలని అన్నారు.మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలని అన్నారు.
గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాలలో సహాయ సహకారాలు అందించడానికి వలంటీర్ల సేవలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు కూడా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పని చేయడానికి తమ సిబ్బందిని పంపించాలని అన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రోడ్ల మధ్యలో వాహనాలు పెట్టవద్దని నిర్ణీత ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా రాజకీయాలకు అతీతంగా పని చేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిశీచడశీలో తమ వంతు సహకారం అందజేయాలని అన్నారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, ఎన్‌టిపిసి,ఆర్‌ఎఫ్‌సిఎల్, జెన్‌కో సంస్థలు రామగుండం నగర పాలక సంస్థ సమన్వయంతో గత ఏడాది చేసిన దాని కంటే మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని అన్నారు.విగ్రహాలు సాఫీగా ముందుకు కదలడానికి యుద్ద ప్రాతిపదికన రోడ్ల గుంతలు పూడ్చాలని అన్నారు.రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని అన్నారు.నిమజ్జనం రోజున విధ్యుత్ సమస్య రాకుండా ఎన్‌పిడిసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి బ్రిడ్జ వద్ద మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అన్నారు.వినాయక చవితి నుండి అన్ని కూడళ్లలో సిరీస్ బల్బులతో అలంకరణ చేయాలని అన్నారు.బి-పవర్‌హౌజ్ నుండి గోదావరి బ్రిడ్జ వరకు సానిటేషన్ నిర్వహణతో పాటు అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనోత్సవ ఏర్పాట్లు చేస్తామని అన్నారు.రోడ్లపై గుంతలు పూడ్చుడం, ప్రత్యేక **వార్తా లోపలి పేజీలో**

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ రైతు సదస్సు..

- రైతాంగానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేస్తోంది..
- ఎకరానికి రూ15వేలు రైతు భరోసా హామీని నెరవేర్చాలి..
- పాలకుర్తిలో వ్యవసాయ మార్కెట్ నిర్మించాలి..
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ జిఎం గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్‌రావు అధ్యక్షతన కాంగ్రెస్ దగా పాలనపై రైతు సదస్సు ప్రారంభమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగం పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సులో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగం తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15,000 రైతు భరోసా సాయాన్ని వెంటనే విడుదల చేయాలని, అలాగే క్వింటాల్‌కు ?500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి ప్రాంత రైతులకు సౌకర్యార్థం వెంటనే వ్యవసాయ మార్కెట్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల ఇబ్బందులు, సంక్షేమ



పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీసేందుకు రాబోయే ఎనిమిది రోజుల పాటు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లో డబ్బుల కంటే ప్రజాబలమే ముఖ్యమని పేర్కొంటూ ,పెద్దపేట గ్రామంలో ప్రత్యర్థులు రూ.20 లక్షలు ఖర్చు చేసినప్పటికీ, బిఆర్ఎస్ పార్టీ కేవలం ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉండి ఉద్యమిస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూల విజయరెడ్డి, హరీష్‌రెడ్డి, రాగం శ్రీనివాస్, సతీష్, బండారి ప్రవీణ్, రామారావుపల్లె వెంకటేష్, పద్మ, సమ్మయ్య యాదవ్, అలవాల రాజయ్య, శ్రీవాణి కిరణ్, మధికరరెడ్డి స్రవంతి తదితరులతో పాటు నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదాశివనగర్ మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా ఉప్పల్వాయి సంధ్య



**సదాశివనగర్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉప్పల్వాయి సంధ్య సదాశివనగర్ మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా నియమించారు ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ సంపత్ గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయిగౌడ్ చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. మహిళా అధ్యక్షురాలిగా తనను ఎన్నుకున్న సందర్భంగా ఉప్పల్వాయి సంధ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్కకు, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంపత్ గౌడ్‌కు, మండల అధ్యక్షుడు సాయిగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మహిళా బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో మరింతగా భాగస్వామ్యం చేస్తానని తెలిపారు.

## జోనల్ స్థాయి క్రీడలకు సింగరేణి పాఠశాల విద్యార్థుల ఎంపిక



**8ఇంక్లైన్ కాలనీ(జనంసాక్షి)సెప్టెంబర్ 3:** గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 1, 2 తేదీల్లో నిర్వహించిన అండర్-14, అండర్-17 మండల స్థాయి క్రీడా పోటీల్లో 8వ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన సుమారు 20 మంది విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు ప్రతిభ చాటుతూ జోనల్ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల హెడ్మిస్ట్రెస్ స్వర్ణలత గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడంతో పాటు, వారిని క్రీడల్లో ప్రోత్సహించి, శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జోనల్ స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో ఆదర్శ విద్యార్థిని ప్రతిభ



**సదాశివనగర్ సెప్టెంబర్3(జనంసాక్షి):** హైదరాబాదులోని కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్--2026లో తెలంగాణ ఆదర్శ పాఠశాల, సదాశివనగర్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఏ. లితిన అద్భుత ప్రతిభ కనబరిచి రెండు పతకాలను కైవసం చేసుకుంది. ఈ చాంపియన్‌షిప్‌లో లితిన కుంగ్‌ఫూ కాటా విభాగంలో బంగారు పతకం, అలాగే కుంగ్‌ఫూ స్పేరింగ్ విభాగంలో రజత పతకం సాధించి పాఠశాలకు, సదాశివనగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. మార్షల్ ఆర్ట్స్‌లో బంగారు, రజత పతకాలు సాధించిన లితినను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# కెసిఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని గురువారం నిర్వహించారు. దాదాపు 500 మీటర్ల మేర ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ నాయకులు కోరుట్ల బస్టాండ్ నుండి బద్ది పోచమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఫ్లెక్సీల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారన్నారు. .కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ వైఫల్యాలను ఆయన కుమార్తె కవిత కూడా చెబుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్లు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 03(జనంసాక్షి)**ఇల్లంతకుంట కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు సిద్ధం వేణు ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు .ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిద్ధం వేణు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.10 వేల రైతుబంధు, రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు యూరియా కోసం రోజుల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. యూరియా బుకింగ్ కోసం యాప్‌ను ప్రవేశపెట్టడం వల్ల రైతులకు మరింత ఇబ్బంది కలుగుతోందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించడ ంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేల రైతుబంధు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని సిద్ధం వేణు విమర్శించారు. రైతుబీమాకు సంబంధించిన ప్రీమియం చెల్లింపుల పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగునీటి విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలొ రాజిరెడ్డి, వెంకన్న, వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ నరేష్, గౌడ్, సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22ఏ భూములపై బీఆర్ఎస్ భగ్గుమంది



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 03, (జనం సాక్షి)**ఏళ్ల తరబడి పట్టా భూములుగా కొనసాగుతున్న తమ భూములు ఒక్కసారిగా 22ఏ నిషేధిత జాబితాలో చేరడంతో లావాదేవీలు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భూబాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూబాధితులు, రైతులు రోడ్డెక్కారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల ప్రత్యేక నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కరీంనగర్‌లో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రేకుర్తి, సీతారాంపూర్, కొత్తపల్లి, చింతకుంట ప్రాంతాల్లో సుమారు 6 వేల ఎకరాల భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ రేకుర్తి చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. భూబాధితులు, రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంబేద్కర్‌కు నివాళులర్పించి.. రోడ్డుపై బైఠాయింపు కార్యక్రమానికి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత రేకుర్తి చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూబాధితులు, రైతులు, స్థానిక ప్రజలతో కలిసి చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. తమ పిల్లల చదువులు, వివాహాలు, వైద్య అవసరాలు తదితర అత్యవసర పరిస్థితుల్లో భూములను విక్రయిం చుకోవాలనుకున్నా రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో బాధిత కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇదే అంశంపై ఇటీవల కూడా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించి, సమస్యను పరిష్కరించకపోతే చలో సచివాలయం, పాదయాత్ర వంటి ఆందోళనలకు సిద్ధమవుతామని గంగుల కమలాకర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి-కృష్ణగౌడ్, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందం రెడ్డి, కాసారపు శ్రీనివాస్‌గౌడ్, కార్పొరేటర్లు గుగ్గిల జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, యూసుఫ్, జమ్ము, అలీ, గడ్డి ప్రదీప్, బావుపేట సర్పంచ్ పెంచాల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి, సౌకత్ అలీ, సుంకిశాల సంపత్‌రావు, సాబీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు. 22ఏ భూముల సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతు వేదిక వద్ద నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 03( జనం సాక్షి)**ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మండలంలో రైతు వేదిక వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.బిఆర్ఎ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 100 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 420 హామీలు , ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డు ను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జనగామ శరత్ వు మాజీ ఎంపీపీ అక్కిరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కొమ్ము బాలయ్య, విజయ రామారావు, ఎండి సర్వర్ , బత్తుల అంజయ్య, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, మింగని మనోహర్, శీలం స్వామి, గూడూరు భరత్, కొమ్మెట రాజు, నల్ల నరసయ్య, ఎండి నవాజ్, కొండ శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ బాలికల వసతిగృహంలో ఎంఈఓ తనిఖీ





**సిరికొండ, సెప్టెంబర్ 3:(జనం సాక్షి )**సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలకు చెందిన బాలికల వసతిగృహాన్ని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాములు గురువారం తనిఖీ చేశారు. వసతిగృహంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి, భోజనం, చదువు, ఆరోగ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించడంతో పాటు వంటకాల తయారీ విధానం, వంటగది పరిశుభ్రత తదితర అంశాలను తనిఖీ చేశారు. వసతిగృహ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి విద్యార్థులకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ రాములు సూచించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. నాణ్యమైన వసతి, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం అందించడం ద్వారా విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే పరిస్థితులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, కేర్‌టేకర్ ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 03 (జనం సాక్షి);**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకొని వారి స్థానంలో నూతనంగా 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆద్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీలు,ఆయా మండలాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు.ఆయా మండలాల వారికి స్టాళ్లు ఏర్పాటు చేసి.. అధికారులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు..అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు.జిల్లాలోని ధార్మిక,కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళు_తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నాంపంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేసి.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్లో ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 03(జనంసాక్షి )**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీవాణి స్కూల్లో ముందస్తుగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమం విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని రగిలించింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ, సమిష్టి భావనలను అలవర్చవచ్చున్నారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, స్వర్ణ, స్వప్న, శ్రీలత, రవళి, రేణుక, ప్రతిభ, అనిత, కరుణ, ఇన్షిరా, హారిక, బాబు శ్రీకాంత్, శ్రీనివాస్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కాలేజ్ బ్యాగ్స్ షూస్ పంపిణీ



**మల్లాపూర్ సెప్టెంబర్03 (జనం సాక్షి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ నందు ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత కాలేజ్ బ్యాగ్స్ మరియు షూస్ పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,12 నోట్ బుక్స్ , 1 కాలేజ్ బ్యాగ్, 2 యూనిఫామ్స్ అందించే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఈరోజు బ్యాగ్స్ మరియు షూస్ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. రానున్న పది రోజుల్లో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 2 యూనిఫామ్స్ కూడా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ తో పాటు ఆధ్యాపక బృందం నంచర్ల రాజేష్, సంతోష్ , రాజేందర్,వెంకటేష్, మహేష్ , నరేష్ రజిత రజనీ టీచింగ్ మరియు దాటించి నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు

## ఐదు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు విపంచి ఫౌండేషన్ పుస్తకాల విరాళం

**ముస్తాబాద్ సెప్టెంబర్ 03 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలంలోని ఐదు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలను విరాళంగా అందించారు. గురువారం హైదరాబాద్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని తెర్లుమద్ది, బంధనకల్, మద్దికుంట, రామలక్ష్మణపల్లి, చికోడు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ఒక్కో గ్రామానికి రూ.10 వేల విలువైన పుస్తకాలను విపంచి ఫౌండేషన్ అందించింది.ఈ సందర్భంగా విపంచి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువతలో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రంథాలయాల ఏర్పాటుకు సహకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల సర్పంచ్‌లు చిగురు నరేష్, బైతి దుర్గమ్మ, దొనుకుల రాజమల్లవ్వ, కోటగిరి ఎల్లవ్వ, బొమ్మెన అంజనేయులుతో పాటు పలువురు సర్పంచ్‌లు, ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలను విరాళంగా అందించడం పట్ల పలువురు విపంచి ఫౌండేషన్‌ను అభినందించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




రుద్రంగి సెప్టెంబర్ 03 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు మంగళవారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారి కృష్ణుల రూపంలో విద్యార్థులు కొలువుదీరారు.పాఠశాల ఆవరణలో 10వ తరగతి విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే సోలో డ్యాన్సులు, గ్రూప్ డ్యాన్సులు, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు కరతాళధ్వనుల మధ్య సాగాయి.చిన్నారుల ప్రతిభ, ఉత్సాహం అందరినీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులు



సైదాపూర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి) సైదాపూర్ మండల కేంద్రంలోని కేరళ పాఠశాలలో గురువారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని ,విద్యార్థులు గోపికలు , శ్రీకృష్ణుడు వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి నెమలి పింఛన్లు మురళీలు ప్రత్యేక అలంకరణతో పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది కృష్ణాష్టమి వేషధారణలో భాగంగా విద్యార్థులు ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ , ప్రిన్సిపల్ అనగొని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. కృష్ణాష్టమి అనేది విష్ణు యొక్క ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడు పుట్టిన రోజున పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ఎంతోమంది భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. కృష్ణుడు జీవితం ,బోధనలు మరియు ఆయన చేసిన పనులు విద్యార్థులకు తెలియ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



భిక్కనూరు సెప్టెంబర్ 03 (జనం సాక్షి):-భిక్కనూరు మండలంలోని బాగిర్తిపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్ వడ్ల స్వామి ,పాలకవర్గ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు, ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్నగారి నరేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తుడుం జీవన్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,ఈక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పలు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# గణేష్ నవరాత్రుల్లో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3( జనం సాక్షి)గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు "వినాయకుడు మనకు నేర్పే పాఠాలు సైబర్ విజ్ఞానం కలిగి ఉండండి" అనే సందేశంతో రూపొందించిన ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు.వినాయకుడు జ్ఞానం, వివేకానికి ప్రతీకగా నిలిచినట్లే, సైబర్ ప్రపంచంలో కూడా ప్రతి ఒక్కరూ ఆలోచించి స్పందించాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, యాప్‌లు, క్యూఆర్ కోడ్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పిన్ , ఓటీపీ , పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు వంటి వ్యక్తిగత, రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఫేక్ విరాళాల పేరుతో క్యూఆర్ కోడ్‌లు పంపడం, నకిలీ ఉత్సవ కమిటీలు లేదా నిర్వాహకుల పేరుతో డబ్బులు అడగడం, నకిలీ వెబ్‌లింకులు, సోషల్ మీడియా ఖాతాలు, కస్టమర్ కేర్ పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఖ్యూఆర్, ఓటీపీ మోసాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుగా ఆలోచించండి.. తర్వాత క్లిక్ చేయండి. మీ అప్రమత్తతే మీ సైబర్ రక్షణ కవచం" అని ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు .ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని తెలిపారు.

## సోలార్ అపెక్స్ షాప్ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 (జనం సాక్షి) పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ అపెక్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించేందుకు నూతన వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద సబ్సిడీలు అందిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. సోలార్ అపెక్స్ షాప్ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, సంస్థ మరింత అభివృద్ధి సాధించి విజయవంతంగా కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజాద్, గణేష్, కో-ఆప్షన్ సభ్యుడు ముబాషీర్, నాయకులు నాగరాజు, నితీష్, షాప్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో మహిళా సమైక్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం




సిరికొండ సెప్టెంబర్ 03:(జనం సాక్షి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ ( ఐకేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని సిరికొండ మండల మహిళా సమైక్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఏపీఎం సువర్ణ గారి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక పురోగతి మరియు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు.సమావేశంలో ఏపీఎం సువర్ణ మాట్లాడుతూ మహిళలు కేవలం గృహిణులుగానే పరిమితం కాకుండా స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి ఎస్+) ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతం కావాలి. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానాలకు ఎదగడానికి సంఘాలు ఎంతగానో తోడ్పడతాయి. వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు ప్రారంభించడానికి సంఘాల ద్వారా సులభంగా రుణాలు అందుతాయి.గ్రామీణ మహిళలకు వివిధ వృత్తి నైపుణ్యాలలో శిక్షణ లభించి, సొంతంగా రాణించే శక్తి పెరుగుతుంది. సమాజంలో తమ హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు వెళ్లేలా సంఘాలు తోడ్పడతాయి.అని తెలిపారు ఈ సమావేశంలో మండల మహిళా సమైక్య ప్రతినిధులు, వివిధ స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివోఏలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల సమస్యలపై మల్లాపూర్‌లో ధర్నా



**మల్లాపూర్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమై రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ మండిపడ్డారు. రైతుబంధు లేదు, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు, అవసరమైన సమయంలో యూరియా అందుబాటు లో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, రైతు బీమా అమలులోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో ఎమ్మెల్యే డా. సంజయ్ పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్,మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ముద్దం శరత్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు

# ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)** :కరీంనగర్ నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరంలోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న బాత్రూమ్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీలోని సంతోషిమాత ఆలయం వద్ద చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి 62వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మేయర్ స్పష్టం చేశారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం, చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్, గాజా రామ శివరాం, కర్రె పద్మ అనిల్, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బీజేపీ నాయకులు కొండపల్లి సతీష్, బండి ప్రమోద్, కపిల్, మహేష్, దీపు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆయా డివిజన్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ప్రగతి సభ



**బాల్కొండ న్యూస్. 3 సెప్టెంబర్ (జనం సాక్షి)**బాల్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ అధికార ప్రతినిధి సామ రాంమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సామ రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గల్లీలు, చౌరస్తాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రాంతాలకు వెళ్లి, అక్కడే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధైర్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రైలు పట్టాలు తొలగించాలని, ప్రభుత్వ కార్యాలయాలను దగ్ధం చేయాలని పిలుపునిస్తున్నారని ఆరోపించిన ఆయన.. ప్రజలు, యువత చైతన్యవంతులయ్యారని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలను వారు తిప్పికొడతారని పేర్కొన్నారు. ప్రజలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సామ రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు తమ రాజకీయ వైఖరిని ముందుగా స్పష్టం చేసుకోవాలని అన్నారు. ప్రశాంత్ రెడ్డి, కవిత కాంగ్రెస్‌తో కుమ్మక్కయ్యిందని ఆరోపిస్తున్నారని, అదే నిజమైతే కాంగ్రెస్ పార్టీపై ఎందుకు రాజకీయ దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు బీజేపీతో రహస్య సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై యువత, నిరుద్యోగులు, నిట్ తదితర అంశాల్లో ఆందోళనలు చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు బీజేపీపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ–టీమ్‌గా వ్యవహరిస్తోందని సామ రాంమోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కుటుంబ ఆస్తుల పంపకాల విషయంలో నెలకొన్న అంతర్గత విభేదాలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, 1000 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

## 420 హామీలు 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



**గంభీరావుపేట, సెప్టెంబర్ 3, జనం సాక్షి:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా గురువారం గంభీరావుపేట మండల వ్యాప్తంగా రైతు సదస్సులు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రవీందర్‌రావు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం, సాగునీటి రంగంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులకు 24 గంటల విద్యుత్, యూరియా అందించడంతో పాటు రైతు బీమాను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యలో నిలిచిపోయిన 9వ ప్యాకేజ్ కాలువలు, సాగునీటి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడిచినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను వెంటనే నెరవేర్చకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార సంఘంలో పాల్గొన్న కొత్త తిరుపతిరెడ్డి




**సైదాపూర్ సెప్టెంబర్ 3 (జన్మ సాక్షి)** హైదరాబాద్ రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉత్పత్తి దారుల సంఘాల సదస్సు గురువారం రోజున ఈపిఓ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ 100 ఈపీఓ సంఘాలు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులను ఆహ్వానించినారు అనంతరం సైదాపూర్ సహకార సంగం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో పది ఈ పి ఓ సంఘాలు ఉండగా అందులో రెండు సహకార సంఘాలకు మాత్రమే ఎన్నిక చేసి ఆహ్వానించినారు. 1.విశాల సహకార పరపతి సంఘం.వె.సైదాపూర్ .2. సహకార సంఘం మెట్ పల్లి. ఎన్నుకున్నారు సరే అప్పుడు సంగం అధ్యక్షుడుగా కొత్త తిరుపతి రెడ్డి కార్యదర్శిపాల్గొన్నారు ఎఫ్ పి ఓ సంఘాలతో రైతులకు సేవ ,వ్యాపారం, ఆర్థిక పరిపుష్టి కొరకు సలహాలు,సూచనలు ఇచ్చారు అన్నారు . గౌ. శ్రీ. తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయం సహకార చేనేత శాఖ మంత్రి కర్ణాటక రాష్ట్రం నుండి వీడియో ద్వారా ప్రసంగించాలన్నారు

### రైతుల భాగస్వామయంతోనే సహకార సంఘాల అభివృద్ధి

**పిట్లం సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చిల్లర్గి బ్రాంచ్ పిట్లం నందు రైతు ఉత్పత్తి దారుల సంఘం ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ షేర్ సర్టిఫికెట్ లను పంపిణీ చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 750 సభ్యులకు గాను 668 మంది సభ్యులుగా చేరడం జరిగింది. . రైతుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా ఎఫ్ పిఓ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్, విలువ ఆధారిత కార్యక్రమాలు, రైతుల ఆదాయ వృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ డాకూరి వెంకటరెడ్డి, డైరెక్టర్లు, సెక్రటరీ సంతోష్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**పిట్లం సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని మార్ధండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం రోజున స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులను పొందడంతో, పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ, పథకాలు, సేవలను పొందెందుకు రేషన్ కార్డు ముఖ్యమైన గుర్తింపుగా ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలని ఆకాంక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు మరింత నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ భారీ నిరసన



**పిట్లం సెప్టెంబర్ 03(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం లో రెండవ రోజు రైతు నిరసన సదస్సు కార్యక్రమాన్ని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు పంటల సాగుకు అవసరమైన నీటి కొరత, వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు వాపోయారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతుబంధు, సాగునీరు, వ్యవసాయానికి ప్రోత్సాహం వంటి పథకాలతో రైతులు ధైర్యంగా పంటలు పండించేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని రైతుల పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులకు న్యాయం చెయ్యాలి అంటూ రైతు సదస్సులో నినాదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్ కాదు కేసీఆర్ అబద్ధాల షీట్



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)** :గురువారం రోజు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ కేసీఆర్, కేటీఆర్ లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అది ఛార్జ్‌షీట్ కాదని, కేసీఆర్ అబద్ధాల షీట్. కేటీఆర్ అక్కసు ఫీట్ అని అది ఛార్జ్‌షీట్ కాదు.. అబద్ధాల పుట్ట, చిల్లరగాళ్లు రాసిన చెత్త అని, రాష్ట్రానికి పట్టిన గులాబీ చీడ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన శని అని, అధికారం పోయి 1000 రోజులు అయిన సందర్భంగా కల్వకుంట్ల కుటుంబ ఆక్రోశం వెళ్ళకక్కుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు గడీలను కూల్చి 1000 రోజులు అయిన సందర్భంగా గులాబీ దొంగల ఆవేశం, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి 1000 రోజులు అయిన సందర్భంగా దొరల ఆక్రందన, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటుంటే చూసి భరించలేని భావజాలమన్నారు. ఆస్థాన రచయితల తో చెత్త రాయించుకువచ్చి పిచ్చి వాగుడు వాగితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు అమాయకులు కాదని, మీ చెల్లె కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని చవటలు, ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గు తెచ్చుకోని జీవితాలు, ఎన్నికల్లో సున్నాలు చుట్టినా, డిపాజిట్లు దక్కకపోయినా, ప్రజలు పదే పదే ఛీ కొట్టినా మారని బతుకులు మీవన్నారు. ఫామ్‌హౌస్ దాటని ప్రతిపక్ష నాయకుడు, గెస్ట్‌హౌస్‌లు వదలని పార్టీ నాయకులు, మీది భారత రాష్ట్ర సమితి కాదని ఫామ్‌హౌస్ రెస్ట్ సమితి అని పెట్టుకోండి అని పేర్కొన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని మింగేసిన ప్రపంచపు అతిపెద్ద అవినీతి అనకొండలు, బంగారు తెలంగాణ పేరుతో సర్వం దోచుకుని అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న నియంతలు మీరని, తెలంగాణ ప్రజల రక్తమాంసాలను జుర్రుకున్న రాక్షసులని, అసెంబ్లీకి రావడం చేతకాని సన్నాసులని, మా రేవంత్ రెడ్డికి ఎదురునిలబడి సమాధానం చెప్పలేని ఎబ్రాసీలని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్జిపిఆర్ఎస్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు ఇమ్రాన్, కంకణాల అనిల్, పహాడ్ శ్రీనివాస్, ఖదీర్, ప్రశాంత్ గౌడ్, పాండుర్ల విజయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బీసీ నేత గీకురు రవీందర్ కన్నుమూత



**చిగురుమామిడి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**:తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గీకురు రవీందర్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు.ఆయన మరణం కరీంనగర్ జిల్లా రాజకీయ రంగంతోపాటు బహుజన లోకానికి తీరని లోటును మిగిల్చింది. చిగురుమామిడి మండలంలో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఏకైక నాయకుడిగా గీకురు రవీందర్ గుర్తింపు పొందారు.ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రభుత్వ ఉద్యోగమైన కానిస్టేబుల్ పోస్టుకు సైతం రాజీనామా చేసి,ఉద్యమ పథంలో దూకారు..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల మాజీజడ్పీటీసీ గీకురు రవీందర్ మృతి పట్ల రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.గీకురు రవీందర్ మృతి పార్టీకి,వ్యక్తిగతంగా తనకు తీరని లోటని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రవీందర్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.రవీందర్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో రవీందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. గీకురు రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ గుర్రాల మల్లేశం ముదిరాజ్,డిసిసి కార్యదర్శి సాంబారి బాబు,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర పల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ,పలు గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన సూపర్ హిట్టు



**హుజురాబాద్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)** :విజయోత్సవ సంబురాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. పీసీసీ, డీసీసీ,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాలతో పట్టణ,మండల ప్రధాన కూడళ్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన అనంతరం తెలంగాణ ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రతివర్గానికి న్యాయం చేస్తున్నామని ,పదేళ్లు అధికారంలో బీఆర్ఎస్ చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్చుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు .ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే మరిన్ని సంక్షేమ పథకాలను జనాలకు అందజేసిందని అన్నారు. 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీలు హుజురాబాద్ లో ఘనంగా నిర్వహించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 500 మందితో అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేశారు.అనంతరం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని హుజూరాబాద్ అభివృద్ధికి ఇక్కడ ఇంచార్జి గా ఉన్న ప్రణవ్ బాబు నిత్యం మంత్రులతో, అధికారులతో మాట్లాడి నిధులు తీసుకొస్తున్నారని ,ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి వారి అభివృద్ధిని పట్టించుకోకుండా కౌశిక్ రెడ్డి అభివృద్ధి నిరోధకుడిగా మారాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. హుజురాబాద్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ బాబుకే సాధ్యమని అన్నారు.ఎన్నికల్లో గెలిచిన తర్వాత కౌశిక్ రెడ్డి 1000 రోజుల్లో హుజురాబాద్ కి సున్నా నిధులు తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,జిల్లా అధికార ప్రతినిధులు,జనరల్ సెక్రటరీలు,మహిళ నాయకు రాళ్లు,మండల పట్టణ నాయకులు, సేవాదళ్, మైనారిటీ, యువజన ,యూత్,ఎన్ఎస్యూఐ,సోషల్ మీడియా, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

**బోధన్, సెప్టెంబర్ 3 ( జనంసాక్షి ) :** వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అయితే మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజలు చేసే మండపాల వద్ద తానే స్వయంగా వచ్చి పూజలు చేస్తానని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య స్పష్టం చేశారు. బోధన్ లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం బోధన్ లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,





గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన , సోదరభావంతో కూడిన శాంతియుత వాతావంణంలో నిర్వహించుకోవాలని సూచించారు . నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు , వదంతులను నమ్మవద్దని , ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా , సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు , గణేష్ మండపాల నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామస్యాన్ని , శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఏసీపి ట్రాఫిక్ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకటనారా యణ, బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ యాదగిరి, కోటగిరి ఎస్.ఐ శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ గంగాధర్, ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, వర్ని ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్, మున్సిపల్ కౌన్సిలర్లు , సర్పంచులు మరియు సార్వజనిక గణేష్ మండలి సభ్యులు , గణేష్ మండలి నిర్వాహకులు , ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ చిత్రపటంపై సిరా చల్లడంపై బీజేపీ నిరసనలు

**కరీంనగర్ కల్చరల్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**కరీంనగర్ జిల్లావ్యాప్తంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నల్లగొండలోని బీజేపీ కార్యాల యం, జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్‌రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశాయని, కార్యాలయంలో ఉన్న సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్ల సిరా చల్లడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలు ప్రాంతాల్లో పోలీసులు బీజేపీ నేతలను అరెస్ట్ చేశారు. చొప్పదండిలో జరిగిన నిరసనలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గుండాగిరి, దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆరోపించారు. నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడి నివాసంపై దాడి చేసి వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై భౌతిక దాడి జరిగిందని అన్నారు. సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్ల సిరా చల్లడం దళిత సమాజంతో పాటు అన్ని వర్గాల



మనోభావాలను అవమానించడమేనని పేర్కొన్నారు. చిత్రపటాన్ని అవమానించిన వారిపై సమగ్ర విచారణ జరిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. తిమ్మాపూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం తిమ్మాపూ ర్ మండల కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షు డు చింతం శ్రీనివాస్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఎలుకపెల్లి స్వామి, జిల్లా నాయకులు బొంతల కళ్యాణ్‌చంద్ర, బుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, వివిధ మోర్చాల ప్రతి నిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పాఠశాల లో యూనిఫామ్ వితరణ

**కథలాపూర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి )**కథలాపూర్ మండల భూషణరావుపేట గ్రామంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ పిల్లల మానసిక స్థితిగతులు అలాగే ప్రవర్తన లో మార్పులు గాని సభ్య సమాజానికి వారిని మంచి సేవా బావా కులుగా తయారు చేసే దేవాలయాలే ఈ పాఠశాలలని ఈ పాఠశాలకు అలాగే విద్యార్థులకు ఉపయోగపడేలా అంబేద్కర్ ఆశయ సాధన సమితి వారు చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని బట్టి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సై రవి కిరణ్ ఎంఈఓ శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ మహేందర్ తోపాటు ఇందుకు ఆర్థికంగా సహకరించిన దాతలను మరియు జడ్పీహెచ్ఎస్



ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సభా వేదికగా సమితి ఆధ్వర్యంలో శాలువా సత్కారం చేశారు. తరువాత విచ్చేసిన గ్రామ యువతకు విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అనంతరం స్వీట్ పంపిణీ చేశారు, ఇందులో అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఉపాధ్యక్షుడు జిన్నా ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కరెంగుల ప్రణయ్,కోశాధికారి కూన నవీన్, చంద్రకాంత్,సోమిడి ప్రభు దాసు, బుర్రి శ్యాంసుందర్, బంటు సురేష్,లు పాల్గొన్నారు

# కృష్ణవేణి లో కృష్ణాష్టమి వేడుకలు



**రామగిరి, సెప్టెంబర్ 03,( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సాయిరాం గార్డెన్స్, పన్నూరు నందు, సాయి ప్రగతి విద్యానికేతన్ , బేగంపేట నందు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణ-గోపిక వేషధారణలో ఆట-పాటలతో అలరించారు. చిన్ని కృష్ణ-గోపిక వేషధారణలో డ్యాన్స్ లు, ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాలూర మండలంలో కాంగ్రెస్ సంబరాలు



**బోధన్, సెప్టెంబర్ 3 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ వేయి రోజుల పాలన విజయవంతంగా ముగిసిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మందర్న రవి ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందర్న రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రతీ వర్గానికి న్యాయం చేయడంతో పాటు సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందించిన ఘనత ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం చేయడంతో పాటు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నియోజక వర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందర్న రవి, నాయకులు అల్లే రమేష్, ఇల్తేపు రమేష్, సొక్కం రవి, బ్రహ్మ రెడ్డి, కాంగ్రెస్ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసులు ధ్రువీకరణ పత్రాలతో బారులు



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల్లో పొంతన లేని లేదా తప్పుడు పొంతన ఉన్నట్లు గుర్తించిన కొంతమంది ఓటర్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న కమాన్‌పూర్ ఓటర్లు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించుకున్నారు. సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధ్రువీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సూచనలు అందిస్తూ, పత్రాల పరిశీలనలో అధికారులు సహకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి రాము, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కిరణ్, బీఎల్‌ఓలు, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ఓటర్లకు అవసరమైన సహకారం అందించారు.

# మరో ఉద్యమం చేసి కేసీఆర్‌ను సీఎం చేయాలి

## తెలంగాణను కాపాడుకునే బాధ్యత ఉద్యమకారులదే: బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**సదాశివనగర్ సెప్టెంబర్3 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమకారులంతా ఏకమై పోరాడినట్లే, నేడు తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడుకునేందుకు మరోసారి ఉద్యమించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ఉద్యమకారులపై ఉందని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లన్నగుట్ట వద్ద మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావును చూసిన తోట ఆగయ్య, బాన్సువాడ నుంచి సిరిసిల్ల వెళ్తూ తన వాహనాన్ని ఆపారు. అక్కడే ఉన్న టీ కొట్టు వద్ద టీ తాగుతూ రాజేశ్వరరావు, ఉద్యమకారులు, నాయకులతో పలు రాజకీయ అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో అందరం కలిసి ఉద్యమించామని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా తెలంగాణ ప్రజలు గౌరవంగా, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో కేసీఆర్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే అభివృద్ధి పథంలో ముందంజ వేసిందని అన్నారు.

ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆరోపించారు.



తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకోవాలంటే ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు మరోసారి నడుము బిగించి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గద్దె దించి బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడంతో పాటు కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమ సమయంలో రాజేశ్వరరావు, ఆయన బృందం చేసిన సేవలను ఈ సందర్భంగా తోట ఆగయ్య ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. గతంలో సిద్ధిపేట ఎమ్మెల్యే, కరీంనగర్ ఎంపీ ఉప ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాల్లో రాజేశ్వరరావు, ఆయన బృందం చేసిన పోరాట స్ఫూర్తితోనే మరోసారి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావుతో పాటు గాంధారి మాజీ ఎంపీపీ వజీర్ శివాజీ రావు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మోహినుద్దీన్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గడీల భాస్కర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు భుచ్చయ్య, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సారెడ్డి, బుచ్చిరెడ్డి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన మహానాయకుడు జ్ఞాన ప్రకాష్ రెడ్డి

### బాధిత కుటుంబానికి రు20వేల ఆర్థిక సహాయం అందజేత

**భిక్కనూరు సెప్టెంబర్ 03 (జనం సాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో గల స్వచ్ఛంద సంస్థ కౌసల్యదేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,14వవార్డు సభ్యులు పెద్దబచ్చుగారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఇటీవల మృతి చెందిన గ్రామ పంచాయతీ ఎలక్ట్రిషన్ ఊరే ప్రభాకర్, ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకుని గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు, ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆదైర్యపడవద్దు అని ఈసందర్భం లో ధైర్యంగా ఉండి కుటుంబాన్ని పోషించుకోవాలని తనవంతుగా రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు,ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం చాలా అవసరమని వారి కుటుంబానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్ గౌడ్,గజ్జె వేణు,పడిపెల్లి సిద్ధారెడ్డి,తెలంగాణ పిసిసి రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి పొట్టిగిని శంకర్,నాయకులు డప్పు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ఈ సి ఎస్ యాప్ వినియోగించాలి

- సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్
- తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ యాప్ వినియోగానికి అవకాశం
- అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సివిల్ సప్లైస్ డైరెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** రానున్న ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026-27లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాల స్మార్ట్ మదింపు పిఏసిఎస్ యాప్ ను వినియోగించాలని సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026-27లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కనీస సౌకర్యాలు, పి సి ఎస్ యాప్ వినియోగం, కొనుగోలు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోళ్లలో మరింత పారదర్శకత తీసుకురావడానికి టిసిఎస్ యాప్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి సంబంధించిన గన్నీ బ్యాగుల నిల్వ, ధాన్యం కొనుగోలు వివరాలు,రవాణా వివరాలను యాప్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.టిసిఎస్ మేడం లో భాగంగా ప్రతి కొనుగోలు కేంద్రానికి సంబంధించిన కేంద్రం పేరు, ప్రదేశం, సంబంధిత సీజన్ తదితర ప్రాథమిక వివరాలను నమోదు చేయడంతో పాటు, కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను స్వీయ మదింపు విధానంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు అందుతున్న సౌకర్యాలు,తూకం, నిల్వ, ధాన్యం నాణ్యత పరీక్ష తదితర అంశాలను కూడా ఇందులో నమోదు చేసి అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల నిల్వ, కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, రవాణా వివరాలు తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన ఆదేశించారు. దీంతో కొనుగోలు కేంద్రాల వారీగా అందుబాటులో ఉన్న సదుపాయాలు, ధాన్యం కొనుగోలు పురోగతి, రవాణా ప్రక్రియను డిజిటల్ విధానంలో పర్యవేక్షించేందుకు వీలుంటుందని తెలిపారు.పి సి ఎస్ లో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమ కేంద్రానికి సంబంధించిన స్వీయ మదింపు వివరాలను నమోదు చేయడంతో పాటు, సంబంధిత అధికారులు నమోదు చేసిన వివరాలను పరిశీలించి ధృవీకరించే అవకాశం ఉంటుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర స్థాయిలోని సంబంధిత అధికారులు కూడా ఈ వివరాలను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే విధంగా యాప్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు.గత సీజన్లలో నమోదు చేసిన వివరాల ఆధారంగా కొనుగోలు కేంద్రాల పరిపక్వత స్థాయిని కూడా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో నమోదైన సమాచారం, ప్రస్తుత సీజన్‌లో కేంద్రం పనితీరు, అందుబాటులో ఉన్న సదుపాయాల ఆధారంగా కొనుగోలు కేంద్రాల స్థాయిని అంచనా వేసేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు.పి సి ఎస్ లో కృత్రిమ మేధస్సు ఆధారిత చిత్రాల ధృవీకరణ సాంకేతికతను వినియోగించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు సివిల్ సప్లైస్ డైరెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన ఫోటోలు, చిత్రాల ఆధారంగా నమోదు చేసిన వివరాలను సాంకేతికంగా ధృవీకరించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.తప్పుడు లేదా వాస్తవ పరిస్థితులకు విరుద్ధమైన వివరాలను నమోదు చేయకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.యాప్‌ను తెలుగు భాషలో కూడా వినియోగించుకునే అవకాశం ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి యాప్ వినియోగం సులభంగా ఉండేలా భాషా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. యాప్ వినియోగంపై కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యాప్‌లో కేంద్ర వివరాలు నమోదు చేయడం, స్వీయ మదింపు నిర్వహించడం, గన్నీ బ్యాగులు, ధాన్యం కొనుగోలు, రవాణా వివరాలను నమోదు చేయడం, అవసరమైన చిత్రాలను అప్‌లోడ్ చేయడం, నమోదు చేసిన సమాచారాన్ని ధృవీకరించడం వంటి అంశాలపై ప్రాయోజిక శిక్షణ అందించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యే ముందే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వినియోగంపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి, యాప్‌లో వివరాల నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# డీజే ఆపరేటర్లకు పోలీసుల కౌన్సెలింగ్




**సదాశివనగర్ సెప్టెంబర్3 (జనంసాక్షి):** రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాల నేపథ్యంలో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు గురువారం సదాశివనగర్ సీఐ వీరయ్య, ఎస్సై పుష్ప రాజ్ సమక్షంలో డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల సమయంలో డీజే నిర్వహణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలు, అవసరమైన అనుమతులు, నిర్ణీత సమయపాలనతో పాటు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.

డీజేలకు ముందస్తు బుకింగ్స్ చేసుకునే సమయంలో కూడా నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా డీజేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, నిబంధనల ఉల్లంఘన వల్ల ఎదురయ్యే న్యాయపరమైన పరిణామాలపై డీజే ఆపరేటర్లకు అవగాహన కల్పించారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులకు పూర్తి సహకారం అందించాలని డీజే ఆపరేటర్లకు సూచించారు.

# బైక్‌పై టేకు దుంపల తరలింపు..

## పట్టుకున్న అటవీ అధికారులు



**సిరికొండ సెప్టెంబర్ 3 (జనం సాక్షి ):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల కేంద్రం సమీపంలోని హుస్సేన్ నగర్ గ్రామ పరిధిలో బైక్‌పై టేకు దుంపలను తరలిస్తున్న వారిని అటవీ అధికారులు పట్టుకున్నారు. అటవీ అధికారులు గస్తీ నిర్వహిస్తుండగా బైక్‌పై టేకు దుంపలను తరలిస్తున్న వారిని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్. గంగారం, హుస్సేన్ నగర్ ఫారెస్ట్ బీట్ అధికారి సతీష్ పట్టుకున్నారు.అనంతరం వారిని టేకు దుంపలతో పాటు బైక్‌ను సిరికొండ ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) కే. నర్సింగరావు తెలిపారు.

# కాంగ్రెస్ 'రాక్షస పాలన'కు చరమగీతం పాడాలి

- వెయ్యి రోజులైనా హామీల అమలులో ముందడుగు లేదు
- 6 గ్యారెంటీలు.. 420 హామీలు..13 డిక్లరేషన్లు ఎక్కడ?
- మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2,500 వెంటనే అందించాలని డిమాండ్.
- హామీలు నెరవేర్చకుంటే ఎమ్మెల్యేలను, మంత్రులను, నాయకులను గ్రామాల్లో నిలదీయాలి
- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మదన్ లాల్ జాదవ్

సదాశివనగర్, సెప్టెంబర్3 (జనంసాక్షి): అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదన్ లాల్ జాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు.

**మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఈ హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**రైతు హామీలపై ప్రశ్నలు**

రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి, ఆ మొత్తాన్ని తగ్గించారని విమర్శించారు. రైతులకు సంబంధించిన పలు హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే అందించే రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. గడువు దాటినా రైతు బీమా ప్రీమియం చెల్లింపుపై ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు.

**రూ.500 గ్యాస్ హామీపై విమర్శలు**

రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అయితే అర్హులైన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో ఈ ప్రయోజనం అందుతోందా లేదా అన్న విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



**13 డిక్లరేషన్ల అమలు ఎక్కడ?**

రైతు డిక్లరేషన్, నిరుద్యోగులకు సంబంధించిన హామీలు, దళిత డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్‌తో పాటు మొత్తం 13 డిక్లరేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని తెలిపారు. కానీ వాటి అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లతో పాటు ఇంటి స్థలాలు అందిస్తామని ఇచ్చిన హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**హామీలు నెరవేర్చకపోతే ప్రజలే నిలదీయాలి**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులను గ్రామాల్లో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అనుమతి లేని నారాయణ కాలేజీ నోటీసులు జారిచేసిన జిల్లా ఇంటర్ విద్య అధికారి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 జనం సాక్షి : నిజామాబాద్ పట్టణ సమీపం కేశాపూర్ లోని నారాయణ కాలేజీ పేరిట నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలకు ఇంటర్ బోర్డు అనుమతి లేదని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. గురువారం నారాయణ కళాశాల పేరిట నిర్వహిస్తున్న భవనాన్ని సందర్శించి అక్రమంగా తరగతులు నిర్వహించినా, నారాయణ కళాశాల పేరిట ఎలాంటి మోసం చేసిన ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కాలశాల పేరిట నిర్వహిస్తున్న ప్రాంగణం సందర్శించి నిర్వాహకులకు నోటీసు లు జారీ చేశామని అన్నారు. ఇక మీదట ఎలాంటి తరగతులు నిర్వహించిన, కళాశాల పేరిట ఫీజులు వసూలు చేసిన ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు విద్య సంవత్సరం నష్టపోకుండా తల్లిదండ్రులు గమనించాలని ఆయన తెలియజేశారు.





## ఎల్లారెడ్డిలో డీజే నిర్వాహకులతో పోలీసుల సమావేశం - డీజేలకు అనుమతి లేదని సూచన

జనం సాక్షి ఎల్లారెడ్డి సెప్టెంబర్ నీ3: ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం సాయంత్రం ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి ఎస్ డీపీవో శ్రీనివాసరావు డీజే నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఎలాంటి వేడుకల్లోనూ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజే నిర్వహించినట్లయితే డీజే సిస్టమ్ ను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై రాజు, నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్, లింగంపేట్ ఎస్సై దీపక్ పాల్గొన్నారు.



## ఈ నెలలో ప్రత్యేక తేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 జనం సాక్షి : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బిఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## కాంగ్రెస్ జోలికొస్తే ఖబర్దార్

బికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్ డిమాండ్

ఇందల్వాయి సెప్టెంబర్ 3 జనంసాక్షి





తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు దూసుకుపోతున్న తరుణంలో ప్రభుత్వం పై బి ఆర్ ఎస్, బిజెపి పార్టీ నేతలు విమర్శలు చేయడం మానుకోవాలని ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్ సూచించారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అభివృద్ధిపై చర్చించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రతిపక్ష హోదాలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం సచివాలయానికి రావడం మర్చిపోయారని ఆరోపించారు, ప్రతిపక్ష హోదాలో ఉండి అసెంబ్లీ సమావేశాలు రాకపోవడంపై ఆయన తీవ్రంగా ఖండించారు, అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే సుమారు 21 కోట్లు జీతం ప్రభుత్వ అలవెన్స్ ల ద్వారా కేసీఆర్ లబ్ధి పొందాలని గుర్తు చేశారు, ప్రజా సమస్యలపై అసెంబ్లీకి రాకుండానే 21 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు, గత పది ఏళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ సంపాదించిన సొమ్మును నేటికీ అన్నా చెల్లెలు పంచుకోవడంలోనే బిజీగా ఉన్నారని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితక్క నిజామాబాద్ వేదికగా ప్రకటించినప్పటికీ బి ఆర్ ఎస్ పార్టీలో చలనం లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, తక్షణమే పార్టీ నాయకులు 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుకోవాలని సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటును, ఫ్రీ బస్సును టిఆర్ఎస్, బిజెపి నాయకులు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు, తక్షణమే ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఫ్రీ కరెంటును ఫ్రీ బస్సును స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తున్న విషయం పై ఆయన మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చినటువంటి బతుకమ్మ చీరలు కేవలం వరి కోసం వాడుకున్నారు తప్ప ఏనాడు మహిళలు కట్టుకున్న దాఖలాలు లేవన్నారు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ ప్రతి ఒక్కరూ కళ్లకు అద్దుకొని స్వీకరిస్తున్నారని గుర్తు చేశారు, ఇందులో టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకుల అక్కాచెల్లెళ్లతో పాటు సతీమణులు సైతం ఉన్నారని ఆయన గుర్తు చేశారు, విలేకరుల సమావేశంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మోత్కూర్ నవీన్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్, మైపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్‌బిసి గంగాధర్, జిల్లా బంజారా సేవా సంఘం నాయకులు భానోత్ మోతీలాల్, గన్నారం మాజీ ఉప సర్పంచ్ బైరయ్య తదితరులు ఉన్నారు.

## పూరిగుడిసె లేని మహమ్మద్‌నగర్ లక్ష్యం

**ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు**

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు**

మహమ్మద్‌నగర్, సెప్టెంబర్ 3 జనంసాక్షి: మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మండల కేంద్రంలో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహమ్మద్‌నగర్‌ను పూరిగుడిసెలు లేని మండల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మమ్మద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు



# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

## పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు



**కరీంనగర్ అర్బన్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :**
స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్, లిటిల్ జీనియస్, ఎక్స్ప్లోరిక పాఠశాల లలో శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చిట్టిపొట్టి చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో రాగా పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ అందమైన చిన్నారులు వాసుదేవుని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి వేడుకలకు సాంప్రదాయ హంగులు అద్దారు. జన్మాష్టమి సందర్భంగా జరిగిన ఉట్టి పోటీల్లో చిన్నారి కృష్ణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొడుతుంటే మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రతి ఒక్కరి జీవితంలో ఒత్తిళ్లు, చింతలను తొలగించి ప్రేమ, శాంతి, ఆనందాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. భగవద్గీత సందేశాన్ని అనుసరిస్తూ, ఫలితాన్ని ఆశించకుండా ఏకాగ్రతతో, ఇష్టపూర్వకంగా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, నేటి యువత ఈ సందేశాన్ని దైనందిన జీవితంలో ఆచరించి విజయపథంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చైర్మన్ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.ఎం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన బోధన్ ఆర్డీవో



**బోధన్, సెప్టెంబర్ 3(జనంసాక్షి)** బోధన్ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 48 ను గురువారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. నోటీసుల జారీ ప్రక్రియ, విచారణల పరిష్కారం జరుగుతున్న స్థాయి మరియు ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా, అప్లోడింగ్ ప్రక్రియను నిర్దేశిత కాలపరిమితిలో వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆర్డీవో విజయ కుమారి ఆదేశించారు.




# బీజేపీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సాయి ని మల్లేశం కు ఘన సన్మానం..

**కరీంనగర్ లీగల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా సాయిని మల్లేశం నియమితులైన అనంతరం వ్యక్తిగత పనులపై గురువారం రోజున మొదటిసారిగా కరీంనగర్ కోర్టుకు విచ్చేసిన నేపథ్యంలో బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆత్మీయ స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాది అలాగే హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా భాద్యతలు నిర్వహిస్తున్న, మల్లేశం కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియామకమైన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ కోర్టుకు హాజరైన సందర్భంగా లీగల్ సెల్ న్యాయవాదులతో పాటుగా సహచర న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలిపారు.సీనియర్ న్యాయవాదులు గౌతమ్ రెడ్డి, కూర శ్రీనివాస్ రెడ్డి, బీవి రమణ,గుజ్జ సతీష్,లీగల్ సెల్ న్యాయవాదులు కటకం శ్రవణ్ కుమార్, కొలిపాక చంద్రమౌళి, వెన్న ఆనంద్, ముద్దసాని సంపత్, ఉషకోయిల రమేష్, గుంజెటి శివ,ముత్తునూరి హరీష్ రావ్,బండారి గాయత్రి, సాయి చరణ్, వినయ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బొమ్మెన పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కథలాపూర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని బొమ్మెన పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంబటి రవి, హైస్కూల్ హెచ్ఎం మధుకుమార్ ఉపాధ్యాయులు సాయిరెడ్డి, శివకృష్ణ, రజని, శిరీష, రాజేశ్వరి, సౌమిక, శ్రీధర్, సవిత, రమేష్, రాజేష్, అరుణ, వెంకటేష్ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# తక్కలపల్లి గ్రామంలో వైద్య శిబిరం



**కథలాపూర్ సెప్టెంబర్ 3(జనంసాక్షి )**
కథలాపూర్ మండలం తక్కెళ్ళపల్లి గ్రామంలో డాక్టర్ పి సింధుజ మేడం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి 82 మంది వచ్చి తమ తమ వ్యాధుల గురించి వివరించి చికిత్స తీసుకోవడం జరిగినది. వీటిలో ముగ్గురు జ్వరాలతో బాధపడుతున్న వారు ఉంటే వారికి రక్త నమోనాలు స్వీకరించి రక్త పరీక్షలకు పంపి,ఉచితంగా మందులు పంపిణీ చేసి జ్వరబాధితులకు కూడా చికిత్సలు చేయడం జరిగినది. పరిసరాల పరిశుభ్రత గురించి, దోమలు గుడ్లు పెట్టే కాంటినర్లపై, మరియు పెద్ద పెద్ద నీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేయవలసింది అని దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా చూసుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలసిందని, ఆరోగ్యం పై అవగాహన సీజనల్ ద్వారా వచ్చే వ్యాధుల గురించి వివరంగా డాక్టర్ పి సింధుజ వివరంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టి వేణుగోపాల్ సిహెచ్ఓ, రజిత ఏఎన్ఎం, మంజుల ఏఎన్ఎం, శిరీష ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



**సదాశివనగర్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్లోని శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో కళకళలాడింది.కృష్ణుడు, రాధ తదితర వేషధారణల్లో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీకృష్ణుని లీలలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంలో ఇటువంటి పండుగ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో

# పాఠశాలలో యూనిఫామ్ వితరణ

**కథలాపూర్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
కథలాపూర్ మండల భూషణరావుపేట గ్రామంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ పిల్లల మానసిక స్థితిగతులు అలాగే ప్రవర్తన లో మార్పులు గాని సభ్య సమాజానికి వారిని మంచి సేవా బావా కులుగా తయారు చేసే దేవాలయాలే ఈ పాఠశాలలని ఈ పాఠశాలకు అలాగే విద్యార్థులకు ఉపయోగపడేలా అంబేద్కర్ ఆశయ సాధన సమితి వారు చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని బట్టి వారికి అభినందనలు తెలిపారు. అలాగే ఎంఈఓ శ్రీనివాస్ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి,మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అలాంటి బాలలకు మంచి విద్యను అందించాలని అందుకు టీచర్ల సహాయ సహకారాలు ఎంతో గొప్ప వని వారు ఈ సందర్భంగా తెలియజేశారు, వారు మాట్లా డుతూ విద్యార్థులకు ఉపయోగపడేటటువంటి ఈ యూనిఫామ్ వితరణ కార్యక్రమాన్ని చేపట్టిన అంబేద్కర్ ఆశయ సాధన సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షుడు తలారి మోహన్ మరియు ప్రత్యేక సలహాదారుడు కూన అశోక్ గార్లు మాట్లాడుతూ తాము ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మా యొక్క సమితిని పరిచయం చేస్తూ పాఠశాలకు సంబంధించిన అలాగే గ్రామంలోని సేవా కార్యక్రమంలో తమ సమితి సాధ్యమైన ప్రతిసారి పాలు పొందుతుందని అయితే మొదటి నిర్ణయంగా ఈ యూనిఫాంల వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని అందుకు పలువురు దాతలు ముందుకొచ్చి తమ సహాయ సహకారాలు అందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అలాగే వారు మాట్లాడుతూ సమితి అడిగిన వెంటనే మాట బలంతో పాటు తాను కూడా దాతగా ఇట్టి కార్యక్రమంలో పాల్ పొందినందుకుగాను మరియు ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించిన తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపిన సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం వరకు కూడా ప్రోగ్రాం ఎలా జరుగుతుందో అన్న భయం మాలో ఉండేది కానీ ఇంత విజయవంతంగా నిర్వహించడానికి వాతావరణం సహకరించడంతోపాటు విచ్చేసిన పాత్రికేయ మిత్రులకు అలాగే ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సై రవి కిరణ్ ఎంఈఓ శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ మహేందర్ తోపాటు ఇందుకు ఆర్థికంగా సహకరించిన దాతలను మరియు జడ్పీహెచ్ఎస్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సభా వేదికగా సమితి ఆధ్వర్యంలో శాలువా సత్కారం చేశారు. తరువాత విచ్చేసిన గ్రామ యువతకు విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అనంతరం స్వీట్ పంపిణీ చేశారు, ఇందులో అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఉపాధ్యక్షుడు జిన్నా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కరెంగుల ప్రణయ్,కోశాధికారి కూన నవీన్, కూన ప్రవీణ్, కూన చంద్రకాంత్, సోమిడి ప్రభు దాసు, బుర్రి శ్యాంసుందర్, బంటు సురేష్,లు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు

**రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఉట్లు కొట్టడం, ఆనంద తాండవం నృత్యాలతో అందరినీ ఆకట్టుకునే విధంగా వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉట్ల ఉత్సవంలో విద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, అలిం, ఉమారాణి , వినోద, పూనం, లావణ్య, ఆసియా, ఫారియా తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌సీఓఏ క్లబ్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాస సంబరాలు

### అష్టలక్ష్ములకు ఘన సత్కారం.. సంప్రదాయ క్రీడలు, కోలాటాలతో మహిళల సందడి





**8 ఇంక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** శ్రావణమాస పవిత్రతను, తెలుగు సంప్రదాయాల సౌరభాన్ని చాటుతూ 8 ఇంక్లైన్ కాలనీలోని ఎన్‌సీఓఏ క్లబ్‌లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం శ్రావణమాస వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నూతనంగా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి కరుణ శ్రీ లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించారు.

**సంప్రదాయ క్రీడలతో సందడి**

మహిళల్లో ఉత్సాహాన్ని నింపేందుకు సంప్రదాయ ఉట్టి కొట్టే వేడుక, కోలాటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు మహిళలు ఉత్సాహంగా పోటీపడగా, కోలాటం నృత్యాలతో వేడుక ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు ఒకరినొకరు పలకరించుకుంటూ, ఆనందంగా గడిపారు. ఈ వేడుకల్లో క్లబ్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షురాలు కరుణ శ్రీ లక్ష్మీపతి గౌడ్కు అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి విందు భోజనం ఆరగించారు. వేడుకలను విజయవంతం చేయడంలో సహకరించిన కమిటీ సభ్యులు సుమలత, విజయలక్ష్మి, జయ, దేవి, తేజస్విని, మౌనికలను ప్రెసిడెంట్ కరుణ శ్రీ అభినందించారు.

## నేడు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో ఉట్టి కార్యక్రమం

### -పదివేల నగదు బహుమతి

### - ప్రకటించిన కౌన్సిలర్ సాయికిరణ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** శ్రీ కృష్ణ అష్టమిని పురస్కరించుకొని నేడు ఆరవ వార్డులో ఉట్టి కార్యక్రమాన్ని జెండా చౌరస్తా వద్ద నిర్వహిస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ సామాజిక సేవకులు భాకం సాయికిరణ్ తెలిపారు. ఉట్టి కార్యక్రమంలో పాల్గొంటున్న యువతకు పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆరవ వార్డు యువత వార్డు పెద్దలు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌన్సిలర్ భాకం సాయికిరణ్ తెలిపారు.

## గతంలో కంటే మరింత వైభవంగా..



పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బారీకేడింగ్ ,సిసి కెమెరాలు తదితర అన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిఎండీ హెచ్ఓ పవిత్ర మాట్లాడుతూ నిమజ్జనం రోజున అంబులెన్స్ లతో పాటు ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎసిపి ముదుత రమేష్ మాట్లాడుతూ గత అనుభవాల దృష్ట్యా మరింత అప్రమత్తతతో సేవలందిస్తామని అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తికావడానికి ఆ రోజు సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను తరలించడానికి ఉత్సవ కమిటీ, గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఎసిపి (ట్రాఫిక్ ) శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బందికి సహకరించాలని కోరారు. రోడ్ల మధ్యలో వాహనాలు పార్క్ చేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సెక్రెటరీ మహేశ్వర్‌రెడ్డి, ఇఇ శాంతి స్వరూప్, టిపిఒ నవీన్, తహశీల్దార్ రవీందర్‌రావు, సింగరేణి అధికారులు ప్రతాపగిరి రాజు, జితేంద్ర , వరప్రసాద్, వీరారెడ్డి, చంద్రశేఖర్, రామ్‌రెడ్డి, బాలరాజు, ఎన్‌టిపిసి అధికారులు ప్రవీణ్, సూర్య నారాయణ, ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు రాజు, వెంకటరెడ్డి, జెన్‌కో అధికారి బుష్యేంద్రనాథ్, ఎన్‌పి డిసిఎల్ అధికారులు శ్రీనివాస్, రమేష్, మత్స్య శాఖ అధికారి హరీష్‌కుమార్, ఆర్ అండ్ బి అధికారి జాఫర్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాదరావు, కృష్ణకుమార్, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్‌రావు, మెడికల్ ఆఫీసర్ మాణికేశ్వర్‌రెడ్డి, హెచ్‌కెఆర్ ప్రతినిధి రాము, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, హిందూ వాహిని ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ బీజేపీ ప్రభుత్వం డబుల్ ఇంజిన్ కాదు..

# డబుల్ దోపిడీ

### వికాస కాల్ - వినాశ కాల్‌గా మారింది

### యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్



**8ఇంక్లైన్ కాలనీ (జనంసాక్షి) సెప్టెంబర్ 3:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు అచ్చే దిన్ తీసుకురావడంలో విఫలమైందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులపై ఆర్థిక భారం మోపుతోందని యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ విమర్శించారు. 2014కు ముందు డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో లీటర్ ఆవ నూనె ధర సుమారు రూ.90 ఉండేదని, ప్రస్తుతం అదే నూనె ధర రూ.200 దాటిందని ఆయన పేర్కొన్నారు. సామాన్యుడి వంటింట్లో అత్యవసరమైన వంట నూనె ధర రెండింతలకు పైగా పెరిగినా, పేదలు, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు అదే స్థాయిలో పెరగలేదని అన్నారు. "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అని ప్రచారం చేస్తున్నారు.. కానీ ప్రజలకు కనిపిస్తున్నది డబుల్ దోపిడీ మాత్రమే" అని మహేష్ మండిపడ్డారు. 2014కు ముందు ఉన్న కాలాన్ని 'వికాస కాల్'గా, 2014 తర్వాతి మోడీ పాలనను 'వినాశ కాల్'గా అభివర్ణించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి వైపు నడిపించారని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మాత్రం పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల జీవనాన్ని భారంగా మార్చిందని విమర్శించారు. "జీతాలు పెరిగాయా? పేదవాడి ఆదాయం పెరిగిందా? లేదు. పెరిగింది నిత్యావసర వస్తువుల ధరలు మాత్రమే. ఇదేనా అచ్చే దిన్?" అని ఆయన ప్రశ్నించారు. ప్రజలపై పెరుగుతున్న ధరల భారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని, సామాన్యులకు ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టాలని ఇరికి మహేష్ డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు పదో తరగతి మిత్రుల సన్మానం

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** పదో తరగతి మిత్రుల ఆధ్వర్యంలో విద్యారంగంలో సేవలందిస్తున్న పాత మిత్రులను గురువారం ఘనంగా సన్మానించారు. రహీంఖాన్‌పేట్ మోడల్ స్కూల్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ గుడేల్లి అంజయ్య, వాణినికేతన్ స్కూల్ ఉపాధ్యాయుడు తునికి తిరుపతిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం పాత మిత్రులంతా ఒకచోట కలుసుకుని పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.





## నాలెడ్జ్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 03 (జనం సాక్షి):** కల్మలచెర్వు లోని నాలెడ్జ్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్తి నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొల్లగాని నారాయణమ్మ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధర్మాన్ని, ధైర్యాన్ని, ప్రేమను నేర్పుతుందని విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, కళ్యాణి, సంధ్య, అనూష, సిబ్బంది నాగయ్య, మట్టమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ ఆందోళన

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**ఇల్లంతకుంట, సెప్టెంబర్3 (జనంసాక్షి )** తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని, సంత్ రవిదాస్ చిత్రపటానికి నల్లరంగు పూసి అవమానించడాన్ని నిరసిస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. గురువారం బస్టాండ్ ఆవరణలో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు మామిడి హరీష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మామిడి హరీష్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి అప్రజా స్వామిక చర్య అని తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమళ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఐక్యంగా ఉండి చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

### - జిల్లా టీజీ జెఏసి చైర్మన్ బొంకూరి శంకర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా సర్వసభ్య సమావేశం గురువారం పెద్దపల్లి ఐడీఓసీ సమీపంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచేందర్, కేంద్ర ఉపాధ్యక్షుడు రామప్ప ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం, హాస్టళ్ల అభివృద్ధి, సేవల బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మొహ్సిన్,కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్మెంట్ అధికారి రవీందర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, పదవీ విరమణ పొందిన డీబీసీడీఓ రంగారెడ్డి, ఏబీసీడబ్ల్యూఓ వినోద్తో పాటు పెద్దపల్లి జిల్లా హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సమావేశానికి తెలంగాణ ఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, జిల్లా కార్యదర్శి అయ్యారెడ్డి సందీప్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సేవలను అభినందించారు. ఉద్యోగుల ఐక్యత, పరస్పర సహకారం, సేవా భావం సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు పేర్కొన్నారు.అశోక్ కుటుంబానికి అండగా నిలిచిన ఉద్యోగులు ఇటీవల విధి నిర్వహణలో ఉండగానే అకాల మరణం చెందిన హాస్టల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కుటుంబానికి సంఘీభావంగా నిలిచిన ఉద్యోగుల సేవా స్ఫూర్తి ఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మరణించిన అశోక్ కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో తెలంగాణ ఎన్జీఓల సంఘం ద్వారా రూ.1.50 లక్షలు, రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం సభ్యుల సహకారంతో రూ.1 లక్ష సేకరించి, మొత్తం రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అశోక్ పిల్లలు హర్షవర్ధన్, సహస్రలకు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక సహోద్యోగి కుటుంబం కష్టకాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఏకమై అండగా నిలవడం మానవత్వానికి గొప్ప నిదర్శనమని కొనియాడారు. అశోక్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సేవాభావమే ఉద్యోగుల అసలైన బలం

రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి మచేందర్ ఉద్యోగుల ఐక్యతే అన్ని సమస్యలకు పరిష్కార మార్గమని పేర్కొనగా, కేంద్ర ఉపాధ్యక్షుడు రామప్ప సేవా కార్యక్రమాల ద్వారా ఉద్యోగ సంఘాల సామాజిక బాధ్యత మరింత బలపడుతుందని అన్నారు.ప్రత్యేక ఆహ్వానితులు బొంకూరి శంకర్, అయ్యారెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, అశోక్ కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం ఉద్యోగుల మధ్య ఉన్న ఆత్మీయత, పరస్పర బాధ్యతకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు కేవలం హక్కుల కోసం మాత్రమే కాకుండా అవసర సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం గొప్ప సంప్రదాయమని అన్నారు.సమావేశం చివర్లో అశోక్ ఆత్మకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి, ఆయన కుటుంబానికి సంఘీభావం ప్రకటించారుఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రమేష్,వెంకటస్వామి, మల్లికార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ,మాధవి, అంజయ్య,సంతోష్,లావణ్య,తిరుపతి,ప్రశాంత్,జీవన్,రవికుమార్,అంజి,శంకర్,ప్రవీణ్,భారతి,మమత,సరిత,రవీందర్, సంపత్,రమ్య పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో

## ఐపిపిబి ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ల పంపిణీ




**పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇంటర్న్షిప్ పూర్తి చేసిన గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ పిపిబి మేనేజర్ రాజేష్ కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్ మరియు పోస్ట్ ఉమెన్ అనూష పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్న్షిప్ ద్వారా పొందిన జ్ఞానం అనుభవాన్ని భవిష్యత్తులో విద్యార్థులు తమకేరిర్ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఐపిపిబి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ విధమైనటువంటి ఇంటర్న్షిప్ కార్యక్రమాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి తోడ్పడుతాయని తెలిపారు.

## వాసవి స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :**



పెద్దపల్లిలోని లిలివాసవి స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.లిలి ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో, బాలికలు గోపికల అలంకరణలో పాల్గొని సందడి చేశారు.చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా విద్యార్థులకు లిలిశ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యత, శ్రీకృష్ణుడి జీవితం,ఆయన బోధించిన ధర్మం,సత్యం,నీతి,మంచి మార్గంలో నడవాల్సిన ఆవశ్యకతలిలి గురించి ఉపాధ్యాయులు వివరించారు. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువలను చిన్నారులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని తెలిపారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠ్యాంశాలతో పాటు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు, నైతిక విలువలను విద్యార్థులకు అందించడమే వాసవి స్కూల్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్,ప్రిన్సిపల్ మానస, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరిగి అబ్బయ్య గౌడుకే

**- పట్టణ పట్టాభిషేకం**

**- మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నిక. విధేయతకు పట్టం**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలోనే పూసాల గ్రామానికి చెందిన సీనియర్ నియర్ కాంగ్రెస్ నేత వేగోళం అబ్బయ్య గౌడుకే తిరిగి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి పట్టాభిషేకం వరించింది.గత కొంతకాలంగా అబ్బయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో నమ్మకంగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.ఎమ్మెల్యే విజయరమణారావుకు అనుంగా శిష్యుడిగా అబ్బయ్య గౌడ్కు పేరు ఉంది. దీంతో పదవి కాలం అయిపోయిన తిరిగి అధిష్టానం విధేయతకే పట్టం కట్టడంతో రెండవసారి అబ్బయ్య గౌడ్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వ్యవహరించ నున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కు,ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు,పార్టీ శ్రేణులకు అబ్బయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.తిరిగి అధ్యక్షునిగా అబ్బయ్య గౌడ్



ఎన్నిక కావడంతో మున్సిపల్ లో హర్షాతిరేఖలు వ్యక్తం అవుతున్నాయి.

## శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు

**-విద్యార్థులు ఒత్తిడిని జయించి క్రమశిక్షణ గా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది-కళాశాల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**




మండలంలోని నర్సయ్య పల్లి గ్రామంలో గల విజయ ఏసి ఫంక్షన్ హాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ,విద్యార్థులు ఒత్తిడిని జయించి క్రమశిక్షణ గా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ,విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగపరుచుకుని లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల టాపర్లకు ముఖ్య అతిథి డాక్టర్ రేకులపల్లి విజయ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది.ఈ విద్యా సంవత్సరం వివిధ కళాశాలలో ఇంజనీరింగ్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కృష్ణవేణి గోదావరిఖని, ఎన్టీపీసీ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలరించారు.చిన్నారుల కృష్ణుడు,గోపికల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థులు శ్రీకృష్ణుడి బాల్యలీలలు, గోపికలతో ఆటలు, గోవర్ధనగిరి ఘట్టం తదితర సాంస్కృతిక ప్రదర్శనలను అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే ఉట్టి కొట్టే కార్యక్రమం, భక్తిగీతాలు,నృత్య ప్రదర్శనలు, శ్రీకృష్ణుని జీవిత విశేషాలను తెలియజేసే కార్యక్రమాలను నిర్వహించారు.చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.శ్రీకృష్ణుని బోధనలు, ధర్మం, కర్తవ్యనిష్ఠ, సత్యం, ప్రేమ, ఐక్యత వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల–శ్రీనివాస్‌రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, ప్రిన్సిపాల్స్ రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజ, సిరాజ్‌బేగ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.






# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -కౌలు రైతులను ఆదుకోవాలి -యూరియా సరిపడా ఇవ్వాలి

## -రైతు భరోసా అందరికీ వర్తింపజేయాలి

## -రైతు బీమా సక్రమంగా అమలు చేయాలి - రైతు సదస్సులో దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) : ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులను నట్టేట ముంచుతున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు.గురువారం కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వెయ్యి అబద్ధాల పేరుతో రాష్ట్రంలో చేస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాల్ని నిరసిస్తూ స్థానిక సాయిరాం గార్డెన్లో పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశానికి దాసరి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు,ఎన్నికలకు ముందు రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి రోజులు1000 రోజులు గడుస్తున్న, రైతులకు చేసింది ఏం లేదన్నారు.రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వడం లేదని యూరియా కోసం రైతులు తంటాలు పడుతున్నారని, రైతులకు యాప్ ల పేరుతో ఆన్లైన్ నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో నిరక్షరాస్యతలో ఉన్న రైతులు ఎలా ఆన్లైన్ చేసుకుంటారని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియా కూడా సరఫరా చేయలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు కూలీలకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించారని విమర్శించారు. రైతులకు 24 గంటల కరెంటు సరఫరా అవడం లేదని, కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో ఉందని విమర్శించారు. రైతు బీమా కూడా మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీసీఎం కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో రైతుల పంట పొలాలు సస్యశ్యామలంగా ఉన్నాయని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారని ఆరోపించారు.రైతు భరోసా పథకం అమలు కావడంలేదని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకకాలంలో రైతులందరికీ రైతుబంధు పథకాన్ని అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.కానీ నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా అంటూ రెండు పంటల రైతు భరోసా వేయకుండా రైతుల నడ్డి విరిచారని విమర్శించారు. ఒక్క పంట రైతు భరోసా వేసుకుంటే అట్టి డబ్బులు వేరే శాఖకు కేటాయిస్తామన్న ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉందన్నారు. రైతులకు విత్తనాలు సరైన సమయంలో అందించక రైతులు గోగోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంక్షలు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న రోజులలో తగిన గుణపాఠం చెపుతారని దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు. రైతు సదస్సు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు పార్టీ శ్రేణులు



కార్యకర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జూపల్లి సందీప్ రావు, మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మండల కన్వీనరు, సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, ఓ జ్జ సంపత్ యాదవ్, నారాయణపూర్ సర్పంచ్,గుడుగు ల సతీష్,మైలారం నారాయణ, బోయిని రాజమల్లయ్య, తిప్పారపు దయాకర్, గుర్రాల శ్రీనివాస్, పసే ర్ల సంపత్, ఉస్తెం రవి,మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, మొల్గురి అంజయ్యగౌడ్,శీలం శంకర్, గట్టు శ్రీనివాస్,నాయకులు క్యాదాసి చంద్రమౌళి,కనకం శంకర్, వేయికండ్ల నరేందర్,గండె మల్లికార్జున్, ఆరేపల్లి రాకేష్,అరెపల్లి సరేష్,పోచంపల్లి పోచ మల్లయ్య,రాజకుమార్,లంక దాసరి రవీందర్,పొన్నం సంపత్ గౌడ్,రవీందర్ రెడ్డి, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ నేహా పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 3(జనంసాక్షి): మండలంలోని నర్సయ్యపల్లె సిద్ధార్థ నేహ కాన్సెప్ట్ స్కూల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులు పాల ఉట్టిని కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధార్థ




విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ,శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధార్థ నేహా పాఠశాలలో శ్రీకృష్ణుని జీవిత విశేషాలను,ఆయన గొప్పతనాన్ని పిల్లలకు అర్థమయ్యేలా ఎంతో చక్కగా వివరించారు.శ్రీమహావిష్ణువు దుష్టశిక్షణ,శిష్టరక్షణ కోసం భూమిపై ఎత్తిన 8వ అవతారమే శ్రీకృష్ణ అవతారమని,ద్వాపర యుగంలో శ్రావణ బహుళ అష్టమి తిథి నాడు రోహిణీ నక్షత్రంలో కృష్ణుడు జన్మించాడని,కృష్ణుడి కన్నతల్లిదండ్రులు దేవకీ వసుదేవులు కాగా, పెంచిన తల్లిదండ్రులు యశోదా నందులు.కంసుడి చెరసాల నుండి తప్పించి వసుదేవుడు రేపల్లెలోని నందుడి ఇంటికి కృష్ణుడిని చేరుస్తాడని,బాలకృష్ణుడు రేపల్లెలో చేసిన అల్లరి పనులు,వెన్న దొంగిలించడం,కాళీయుడి తలపైన నాట్యం చేయడం(కాళీయమర్దనం),గోవర్ధన గిరిని చిటికెన వేలితో ఎత్తడం వంటి బాల్య లీలలను పిల్లలకు కథలుగా చెబుతారని తెలిపారు. చిన్నతనం నుంచే తనను చంపడానికి కంసుడు పంపిన పూతన,శకటాసురుడు, బకాసురుడు వంటి రాక్షసులను కృష్ణుడు సంహరిస్తాడని.చివరకు మథురకు చేరుకుని,క్రూరుడైన తన మేనమామ కంసుడిని వధించి ప్రజలను రాజు పాలన నుండి విముక్తులను చేస్తాడని తెలిపారు.మహాభారత యుద్ధంలో కృష్ణుడు అర్జునుడికి రథసారథిగా (పార్థసారథి)ఉంటాడు.యుద్ధరంగంలో అధైర్యపడిన అర్జునుడికి కర్తవ్యాన్ని బోధిస్తూ,కృష్ణుడు పరమ పవిత్రమైన భగవద్గీతనుకృష్ణుడు మరియు సుదాముడు (కుచేలుడు) ల స్నేహం గురించి చెబుతూ,పేద, ధనిక బేధాలు లేకుండా స్నేహితులను ఎలా గౌరవించాలో పిల్లలకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ,ప్రిన్సిపాల్ రూప్సీ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీడీకే.ఓసీ-5 బొగ్గు డిస్పాచ్‌లో సరికొత్త రికార్డు..

గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.ఓసీపీ-5లో ఒకేరోజు 13,024 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేశారు. బొగ్గు డిస్పాచ్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది.బుధవారం 8907 టన్నుల లక్ష్యానికి గాను, 13,024 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి 146శాతం లక్ష్యాన్ని సాధించింది.ఈ ఘనత సాధించిన,సూపర్ వైజర్లు,కార్మికులు,కాంట్రాక్ట్ సిబ్బంది యూనియన్ నాయకులు, అధికారులను ఆర్జీ-1జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తితో అన్ని గనులు కుడా పనిచేసి వార్షిక లక్ష్యాలను సాధించాలని జీఎం పిలుపునిచ్చారు.

## 6న సింగరేణి ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 6న (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రముఖ శ్రీకర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఏరియా ఆసుపత్రి అదనపు చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్) తెలిపారు.ఈ వైద్య శిబిరంలో న్యూరాలజీ (మెదడు, నరాల సంబంధిత వ్యాధులు) ,యూరాలజీ (మూత్రపిండాలు, మూత్రనాళ సంబంధిత వ్యాధులు), నెఫ్రాలజీ (కిడ్నీ వ్యాధులు), గ్యాస్ట్రో ఎంటరాలజీ (జీర్ణాశయ సంబంధిత వ్యాధులు) రంగాలకు చెందిన శ్రీకర హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ వైద్యులు సేవలందించనున్నారు.ఈ శిబిరంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సీపీఆర్ఎంఎస్-ఈ, సీపీఆర్ఎంఎస్- ఎన్ఈ కార్డు ఉన్న, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు పొందేందుకు అర్హులని పేర్కొన్నారు.వైద్య శిబిరానికి హాజరుకావాలనుకునే అర్హులైన లబ్ధిదారులు ఈ నెల2నుంచి రామగుండం ఏరియా ఆసుపత్రిలో ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ముందస్తు నమోదు చేసుకున్న వారికే వైద్యుల వద్ద సంప్రదింపులు కల్పించబడతాయని తెలిపారు.ఆర్జీ రీజియన్ లోని అన్ని గనులు, విభాగాలలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా ఆసుపత్రి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# సింగరేణి ఉద్యోగులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన..

## - సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..- వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సూచించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వీటీసీలో సింగరేణి సూపర్‌వైజర్లు,ఉద్యోగులకు బుధవారం సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, సోషల్ మీడియా వినియోగం, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు,సామాజిక బాధ్యత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా వాటి బారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/క్రెడిట్ కార్డు నంబర్లు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. అత్యవసరమని లేదా బ్యాంకు అధికారులు, ప్రభుత్వ అధికారులు అని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయడం, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.

సోషల్ మీడియా వినియోగంలో బాధ్యత అవసరం..

సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు. తప్పుడు సమాచారం, నిర్ధారణ కాని వార్తలు, అభ్యంతరకరమైన పోస్టులు లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే కంటెంట్‌ను షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం చేయవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని నిజానిజాలను పరిశీలించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ..

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు.వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించవద్దని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని స్పష్టం చేశారు.

గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కూడా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు.యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు



కాకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరిదీ సామాజిక బాధ్యత..

సమాజంలో శాంతిభద్రతలు, రోడ్డు భద్రత, సైబర్ భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈ అవగాహన కార్యక్రమంలో వీటీసీ ఇన్‌చార్జి మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది, సింగరేణి సంస్థకు చెందిన సుమారు 100 మంది సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండల మహాజన సోషలిస్టు పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**రుద్రంగి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో ఇంచార్జి ఎమ్మార్పీఎస్ దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండలమహాజన సోషలిస్టు పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇంచార్జి ఖానాపురం లక్ష్మణ్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని, కృష్ణన్న ఆదేశాలను పాటిస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ప్రదాత, రేషన్ బియ్యం పెంపు, వికలాంగులకు చేయూత పింఛన్ల పెంపు వంటి అనేక విజయాలు సాధించామని తెలిపారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరిగిన చోట, భారత రాజ్యాంగానికి హాని తలపెట్టిన చోట ముందు వరుసలో ఉంటామని స్పష్టం చేశారు.నూతన కమిటీలో రుద్రంగి మండల అధ్యక్షుడిగా దయ్యాల నరేష్, అధికార ప్రతినిధిగా తర్రి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రోమల గంగరాజు, సింగారపు గంగరాజు, గౌరవ అధ్యక్షుడిగా బదుగు సంజీవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి పుట్టా రావన్నకు, సీనియర్ నాయకులు గుండా థామస్, అవునూరి ప్రభాకర్ లకు నూతన మండల అధ్యక్షుడు దయ్యాల నరేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సింగారపు గంగాధర్,గడికంటి వెంకటి, చిట్టిపాక మల్లయ్య, సింగారపు అజయ్, కట్కూరి దాసు, నెవురి చిన్న నరసయ్య, సావన్ పెల్లి చిన్న రెడ్డి, లింగంపెల్లి సుదర్శన్, అక్కెనపల్లి నరసయ్య,దయ్యాల గంగరాజు,రోమల అశోక్,అక్కెనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యోదయ విద్యా సంస్థలో అంగరంగ వైభవంగా ముందస్తు శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్,అకాడమిక్ డైరెక్టర్ ఏబూసి మహాలక్ష్మి గారాల సమక్షంలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ శ్రీ కృష్ణాష్టమి పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ కృష్ణాష్టమి హిందూ హిందూ సాలలో శ్రీ మహావిష్ణువు 8వ అవతారం శ్రీకృష్ణుని జన్మదినం అని,దానినే కృష్ణ జన్మాష్టమిగా జరుపుకుంటారన్నారు.కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేసి,అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వహిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణ లతో అందంగా అలంకరణలతో రావడం జరిగిందన్నారు. వేశ దారణలో వచ్చిన విద్యార్థులను అభినందించా మన్నారు.అలాగే మన దేశ సంస్కృతిని చాటే ఈ పండుగను జరుపుకోవ డాన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.



## తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం అందుకున్న శశికిరణ్

**గంభీరావుపేట, సెప్టెంబర్ 3, జనంసాక్షి:**
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, తెలంగాణ గవర్నర్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ గ్రూప్-1 అధికారి శశికిరణ్ కొమాండూర్‌కు ప్రతిష్ఠాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం లభించింది. ఆయన రచించిన పద్య మహాకావ్యం 'శ్రీమద్రామా యణం'కు 2024 సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం ప్రకటించారు. హైదరాబాద్‌లోని డా. ఎన్.టి.ఆర్. కళాభవన్‌లో గురువారం జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డా. నందిని సిధారెడ్డి చేతుల మీదుగా శశికిరణ్ పురస్కారం అందుకున్నారు. రామాయణ ఇతివృత్తాన్ని పద్య మహాకావ్యం గా మలిచిన 'శ్రీమద్రామాయణం'కు ఈ గౌరవం దక్కడం తెలుగు సాహిత్య రంగంలో విశేష గుర్తింపుగా నిలిచింది. కార్యక్రమంలో మరో తొమ్మిది మంది ఉత్తమ రచయితలకు కూడా సాహితీ పురస్కారాలు అందజేశారు.



## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దమ్మన్నపేటకు నిరాశ

**టెక్నికల్ ఇష్యూ వల్ల గ్రామం పేరు కనిపించలేదు.. హౌసింగ్ ఏఈ భవ్య**

**గంభీరావుపేట, సెప్టెంబర్ 3, జనంసాక్షి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో చోటు దక్కకపోవడంతో గ్రామస్తుల్లో నిరాశ నెలకొంది. గురువారం జిల్లాలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేపట్టగా దమ్మన్నపేట గ్రామం పేరు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో మంజూరు పత్రాలు అందలేదు.ఈ విషయంపై గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమస్యను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, హౌసింగ్ పీడీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

**హౌసింగ్ ఏఈ భవ్య వివరణ:**
దమ్మన్నపేట గ్రామం పేరు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడం సాంకేతిక సమస్య వల్లేనని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సమస్యను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ గృహాలలో తప్పనిసరి ఇంకుడు గుంతల నిర్మాణం

**సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**



**రామగిరి జనం సాక్షి :**
ఇందిరమ్మ గృహ నిర్మాణ చేసుకునే ప్రతి లబ్ధిదారుల ఇంటిలో ఇంకుడు గుంత తప్పనిసరని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ గృహాలలో ఇంకుడు గుంతల నిర్మాణంకు ఆమె శ్రీకారం చుట్టారు. గ్రామంలో సుమారు 112 ఇందిరమ్మ గృహాల నిర్మాణం జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు రూ.6,500/- చెల్లిస్తారని ఆమె తెలిపారు. ఇంకుడు గుంత నిర్మాణం ద్వారా ఇంటిలోని వృధా నీరంతా ఇంకుడు గుంతలకి చేరుతుందని తెలిపారు. దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. మన గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు మనము కృషి చేసినవారమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవ ప్రవళిక ప్రశాంత్, కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

## వరుసగా రెండోసారి..

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సయ్యద్ సయీద్ అన్వర్



**కమాన్ పూర్, సెప్టెంబర్ 03, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సయ్యద్ సయీద్ అన్వర్ ను వరుసగా రెండోసారి అవకాశం దక్కింది. కమాన్ పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనదైన శైలిలో ముందుకు పోతున్న సయ్యద్ అన్వర్ సేవలను గుర్తించిన అధిష్ఠానం వరుసగా రెండోసారి కాంగ్రెస్ పార్టీ పగ్గాలను అప్పగించడం జరిగింది. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో రెండోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు సయ్యద్ అన్వర్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సయ్యద్ అన్వర్ వరుసగా రెండోసారి మండల పార్టీ పగ్గాలు చేపట్టడం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు

ముస్తాబాద్ సెప్టెంబర్ 03 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు నిరసనలు చేయడం సిగ్గుచేటు. యూరియా యాప్ అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో గత ప్రభుత్వం కాలంలో రైతులను నిలువెల్ల ముంచింది. రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు పేరు మీద రైతులను మోసం చేసింది.బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. మహిళలకు పావుల వడ్డీ ఇస్తామని మహిళలను నిలువెల్ల ముంచింది బిఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు వడ్డీ లేని రుణం ఇచ్చింది. ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, రైతులకు 500 బోనస్, అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు, అరుట్ల మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి ఘన సన్మానం



**రామగిరి, సెప్టెంబర్ 03, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎస్.ఎస్. అన్వర్ మరోసారి నియమితులయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఆయనకు వరుసగా రెండోసారి ఈ బాధ్యతలు దక్కాయి. పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపుగా అధిష్ఠానం మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్డులోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో నూతన అధ్యక్షుడు అన్వర్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశయాలకు అనుగుణంగా, రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. అందరినీ కలుపుకుపోతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు ఎల్ల రామ్మూర్తి, కార్యదర్శి రోడ్డ బాపన్న, కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబీర్ శీను, గొల్లపల్లి రాజమల్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు భోగే ప్రకాష్, చక్రి, రామగిరి మండలం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రజాపాలనకు 1000 రోజులు

## ఇల్లంతకుంటలో విజయోత్సవ ర్యాలీ

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ నుంచి వివేకానంద చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం.రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, పీఏసీఎస్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఏరియా స్థాయి వాలీబాల్ పోటీల్లో మైన్స్ గ్రూప్ విజయం

## రన్నరప్‌గా ఓపెన్ కాస్ట్ గ్రూప్



**8ఇంక్లైన్ కాలనీ (జనంసాక్షి) సెప్టెంబర్ 3:** సింగరేణి చిఖూ ఉ ఉం, ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2026-27 ఏరియా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా గురువారం డా. ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో వాలీబాల్ (ఆన్ డ్యూటీ) పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో ఆర్జీ-2 ఏరియాకు చెందిన మైన్స్ గ్రూప్, ఓపెన్ కాస్ట్ గ్రూప్, ఇతర డిపార్ట్‌మెంట్ గ్రూప్ జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి. ప్రారంభం నుంచి హోరాహోరీగా సాగిన పోటీల్లో క్రీడాకారులు అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్నారు. ఫైనల్ మ్యాచ్‌లో మైన్స్ గ్రూప్ జట్టు విజేతగా నిలవగా, ఓపెన్ కాస్ట్ గ్రూప్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. పోటీలను వీక్షించేందుకు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. చిఖూ ఉ ఉం ఆధ్వర్యంలో మిగిలిన ఏరియా స్థాయి క్రీడా పోటీలు కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.



# కొండపాకలో అక్రమంగా డంపు చేసిన ఇసుక సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**వీణవంక సెప్టెంబర్ 3(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో అక్రమంగా డంపు చేసిన 39 ట్రిప్పుల ఇసుక ట్రిప్పులను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. కొండపాక గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మానేరు ఇసుకను ఒకే చోట డంపు చేస్తుండగా, సమాచారాన్ని అందుకున్న వెంటనే రెవెన్యూ అధికారులు,పోలీసుల సహాయంతో కొండపాక గ్రామానికి చేరుకొని, అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపు 39 ట్రిప్పుల ఇసుక ట్రిప్పులను మండల తాసిల్దార్ రమేష్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని, తెలిపారు. తాసిల్దార్ రమేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక నిల్వ చేసినట్లయితే పోలీసులకు గాని, తాసిల్దార్ గాని సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తాసిల్దార్ తెలిపారు. ఇసుక డంపు సీజ్ చేసిన వారిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్,జిపిఓ బిట్ల రమేష్, కానిస్టేబుల్ ప్రణయ్,వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండలశాఖ అధ్యక్షునిగా మళ్లీ సామ రాజేశ్వర్ రెడ్డి నియామకం



**ఎలిగేడు,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**
ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తిరిగి సామరాజేశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు, మంత్రి శ్రీధర్ బాబుకు,జిల్లా అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-సిద్ధార్థ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న చిన్నారులు**

**-కృష్ణవేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న చిన్నారులు**

**చొప్పదండి, సెప్టెంబర్ 3( జనం సాక్షి):**
చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో, శ్రీ కృష్ణవేణి పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపికలు, శ్రీకృష్ణుల వేషధారణలో వచ్చిన విద్యార్థులు అంగరంగ వైభవంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను తెలిపారు. ప్రతి పండుగ వెనుక మన సంస్కృతి సాంప్రదాయాలు దాగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు వాటిలోని గొప్పతనాన్ని గ్రహించి నుడుచుకోవాలన్నారు. చదువుతోపాటు, మన పెద్దలు పాటించే పద్ధతులు, ఆచారాలను మన నిత్య జీవితంలో ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# మా పట్టా భూమిలో అక్రమంగా డ్రైనేజీ పనులు

**- నోటీసు ఇవ్వకుండానే మున్సిపల్ అధికారుల చర్యలు**

**- కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు**

పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :
తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు జారీ చేయకుండా తమ పట్టా వ్యవసాయ భూమిలో మున్సిపల్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపిస్తూ బాధితులు నీలారపు సతీష్, నీలారపు మురళి గురువారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామ సర్వే నంబర్లు 1110/1, 1110/2లో తమకు వ్యవసాయ భూమి ఉందని వారు పేర్కొన్నారు. తమ భూమి పట్టా భూమి అయినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు ఎలాంటి చట్టబద్ధమైన నోటీసులు ఇవ్వకుండా, ముందస్తు సమాచారం లేకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారని ఆరోపించారు. వ్యవసాయ భూమిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం వల్ల తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి ఎలాంటి ప్రక్రియ చేపట్టకుండా,నష్టపరిహారం కూడా చెల్లించకుండా పనులు నిర్వహించడం సరికాదని వారు తెలిపారు. తమ కుటుంబానికి చెందిన పట్టా భూమిలో అక్రమంగా డ్రైనేజీ తీయడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మాణంపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ భూమి హక్కులను పరిరక్షించాలని, న్యాయమైన పరిష్కారం చూపాలని నీలారపు సతీష్,నీలారపు మురళి విజ్ఞప్తి చేశారు.



# నీటి వనరుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- చెరువుల కట్టలు, తూముల పటిష్టతను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**- నీటిపారుదల శాఖ పనితీరుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :**
జిల్లాలోని నీటి వనరులను పరిరక్షిస్తూ ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లో ఎలాంటి ఆక్రమణలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. నీటి వనరుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని చిన్నతరహా నీటిపారుదల చెరువుల కట్టల పటిష్టతను పరిశీలించాలని, తూములు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతు పనులను గుర్తించి, వాటికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. కాలువల్లో అవసరమైన చోట పేరుకుపోయిన పూడిక, పిచ్చి మొక్కలు,తదితరాలను తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కాలువల భూముల్లో ఆక్రమణలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న సమయంలో అందుబాటులోకి వచ్చే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి, సాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి వనరుల నిర్వహణ, కాలువల పరిస్థితి, చెరువుల కట్టలు, తూముల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అధికారులు, ఇంజినీర్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పనుల పురోగతి, నీటి వనరుల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు,ఇంజినీర్లు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.